# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 200
పేజీలు : 08 | వెల: రూ.5/-

శుక్రవారం
మే 09, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





8లో..

## 14న పర్యాటకులకు అనుమతి లేదు

- మిస్ వరల్డ్ పోటీలకు ప్రతి ఒక్కరు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



# పార్టీ పటిష్టతకు ప్లాన్

వివరాలు 2లో..

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టిన తొలి రోజునుంచే ఆమె తన మార్క్ ను ప్రదర్శిస్తోంది. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. స్థానిక సంస్థల్లో సత్తా చాటడం ద్వారా పార్టీకి తిరుగులేదన్న సంకేతాన్ని ఇచ్చేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించిన పార్టీ అధిష్ఠానం నియోజకవర్గాల వారీగా సమావేశాలకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 20లోపు అన్ని మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీ పటిష్టతకు పాటుపడిన వారికే పదవులు కట్టబెట్టేలా ప్లాన్ వేస్తున్నారు. అయితే పదవులకోసం పార్టీ మారిన వారికి కాకుండా 2017కంటే ముందు నుంచి పార్టీలో పనిచేసిన వారికే పదవులంటూ ఇప్పటికే అధిష్ఠానం ప్రకటించిన నేపథ్యంలో పలువురు సీనియర్లు పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. పార్టీలో తనకంటే సీనియర్లు ఎవరున్నారంటూ బేరీజు వేసుకుంటున్నారు. ఇన్నేళ్లకు తమకు పార్టీలో గుర్తింపు లభిస్తోందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. –వరంగల్ వాయిస్ ప్రతినిధి

- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు
- గ్రామ స్థాయి కమిటీలపై ఫోకస్
- జిల్లా, నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- పాత కాపులకే పదవులంటూ సంకేతం
- ఆశల పల్లకిలో సీనియర్లు



2లో..

## ఘనంగా శరభవాహన సేవ

వేలాదిగా పాల్గొన్న భక్తులు, గౌడ కులస్తులు



8లో..

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు

- మంత్రి పొంగులేటి
- ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కుల పంపిణీ



8లో..

## రక్తం దానం చేయండి

ప్రాణదాతలుగా నిలవండి | సీపీ సన్ ప్రీత్ సింగ్



8లో..

## 24/7 అత్యుత్తమ సేవలు

- కీర్తి హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి సీతక్క

# పార్టీ పటిష్టతకు ప్లాన్

- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు
- గ్రామ స్థాయి కమిటీలపై ఫోకస్
- జిల్లా, నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- పాత కాపులకే పదవులంటూ సంకేతం
- ఆశల పల్లకిలో సీనియర్లు



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంటుంది. సంస్థాగతంగా బలపడితే మరో పది సంవత్సరాలపాటు పార్టీకి తిరుగు ఉండదన్న లక్ష్యంతో వడివడిగా అడుగులు వేస్తున్నారు. గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా ఆశించిన లక్ష్యాలను చేరుకోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అందులో భాగంగానే ఇప్పటికే జిల్లా, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించారు. ఈ నెల 20 తేదీలోగా మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేలా కసరత్తు చేస్తున్నారు. మండల అధ్యక్ష పదవికి ఐదుగురు, బ్లాక్, డీసీసీ అధ్యక్ష పదవులకు ముగ్గురు చొప్పున పేర్లను పరిగణలోకి తీసుకొని అందులో పార్టీకోసం కష్టపడే వారిని అందరి సమక్షంలోనే ఎంపిక చేయాలని నిర్ణయించారు.

### పరిశీలకులకే ప్రాధాన్యం..

క్షేత్ర స్థాయి కమిటీల ఏర్పాటులో పరిశీలకులే ప్రముఖ పాత్ర పోషించనున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఏఐసీసీ సభ్యులు, పీసీసీ సభ్యులు, ఇతర పార్టీ డెలిగేట్స్ తోపాటు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల విస్తృతాభిప్రాయాలను పరిశీలకులు సేకరించి జాబితాను పీసీసీకి నివేదించనున్నారు. సామాజిక సమీకరణాలు, నాయకుల సమర్థత, సీనియార్టీ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలంటే అన్ని స్థాయిల్లో పార్టీ నిర్మాణం జరగాలని, పార్టీకి గ్రామ కమిటీలు, డివిజన్లు, బూత్ లెవల్ కమిటీలే పునాదులని భావిస్తున్నారు.

### మైలేజీ కోసం తాపత్రయం..

ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దేశ చరిత్రలో నిలిచిపోయేలా కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సన్నబియ్యం పంపిణీ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పటికీ ఆశించిన మేర మైలేజీ రాలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీటితోపాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ.500లకే వంటగ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆరోగ్య శ్రీ సేవలు రూ.10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నప్పటికీ ప్రజలనుంచి ఆశించిన మేరకు స్పందన రావడం లేదన్న వాదన వినిపిస్తోంది. పార్టీ సంస్థాగత నిర్మాణం లేకపోవడమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు.

### మూడేళ్ల క్రితం కమిటీలే..

మూడేళ్ల క్రితం నియమించిన డీసీసీ అధ్యక్షులు, మండల, గ్రామ కమిటీలే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. వాటి స్థానంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీకి జవసత్వాలు నింపాలని చూస్తున్నారు. 2017కు ముందు నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వారికి ఈ కమిటీల్లో ప్రాధాన్యం కల్పించనున్నారు. ప్రభుత్వ పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల నుంచి తప్పించనున్నారు. అదే విధంగా జోడు పదవులకు కూడా స్వస్తి పలుకనున్నారు. ఈ నెల 20వరకు అన్ని స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి ఈ పదవులకు నాయకుల ఎంపిక పూర్తి చేయాలని నిర్ణయించారు.



### రంగంలోకి నటరాజన్..

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్ మార్క్ కనిపించేలా వ్యవహరిస్తున్నారు. పార్టీ సీనియర్ నాయకులు సైతం నేరుగా ఆమెకు ఫోన్ చేయడం ద్వారా పార్టీని నాయకులు, కార్యకర్తలకు చేరువ చేస్తున్నారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికే తీసుకుపోతున్నారు. త్వరలో స్థానికి సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడాల్సిన అవసరం ఉందంటూ వెల్లడిస్తున్నారు. పదేళ్లపాటు తామే అధికారంలో ఉంటామంటూ పదే పదే చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు తగ్గట్టుగా అందరూ సమన్వయంతో పనిచేయాలంటున్నారు.

# ఘనంగా శరభవాహన సేవ



### వేలాదిగా పాల్గొన్న భక్తులు, గౌడ కులస్తులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ, భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం పదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం శరభవాహనసేవ, సాయంకాలం పుష్పరథ సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాల్లో ఉభయదాతలుగా తెలంగాణ గౌడ సంఘం నేతలు వ్యవహరించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపించారు. అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోని ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై కుంకుమార్చన జరిపారు. అనంతరం బలిహరణ జరిపి శరభవాహనసేవ నిర్వహించారు. ఈ వాహన సేవలో భక్తులు వందలాదిగా పాల్గొన్నారు. శరభ శరభ అంటూ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. శుక్రవారం కావడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, గౌండ సంఘం రాష్ట్ర నాయకులు జనగాం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మెడికల్, హెల్త్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బయ్యగోని కుమారస్వామి గౌడ్, రంగశాయిపేట డివిజన్ కార్పొరేటర్, తెలంగాణ గౌడ సంగం రాష్ట్ర మహిళ సంఘం నాయకులురాలు పోశాల పద్మగౌడ్, మాజీ ఎంపీటీసీ దూలం నీరజ రాజేందర్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, కోలా రాజేష్ గౌడ్, శ్యాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు వేల మందిని మహాన్నదానం చేశారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రెస్ అకాడమీ భవనాన్ని ఈ నెలాఖరులోగా ప్రారంభిస్తామన్నారు. విధి నిర్వహణలో భాగంగా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలవారీగా పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాంపల్లి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనానికి మరమ్మతులు పూర్తి చేయించి ఈ నెలాఖరులో ప్రారంభిస్తామని తెలిపారు. మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. నిరుపేదలైన జర్నలిస్టులకు, అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫిక్స్డ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీ ఖర్చు పెడుతుందన్నారు. వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు.




## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు : కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుంచి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు..తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చునన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60శాతం మార్కులతో ఇంటర్, లేదా ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్), డిప్లమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత కలిగిన అర్హులన్నారు. మీ సేవా కేంద్రాల్లో రూ.100 చెల్లించి ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని.. అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుంచి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704443476, 9398987337 నంబర్లలో సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలి

**◆ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు**




**వరంగల్ వాయిస్, పరకాల :** మండల విద్యాశాఖ అధికారి ఎస్. రమాదేవి అధ్యక్షతన జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల పరకాలలో సెర్ప్ మహిళా సంఘాల అధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన కన్వర్జెన్స్ సమావేశానికి ఆయన మఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన గదులు, గ్రౌండ్, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని, ఉచితంగా పుస్తకాలు, టిఫిన్, భోజనం, డ్రెస్ లు అందివ్వడం జరుగుతుందన్నారు. అలాగే, ఇటీవల ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం క్రింద మైనర్ రిపేర్లు, మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ



మొదలగు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ విషయాలు తల్లిదండ్రులకు తెలియచేసి ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సీఎంఓ బి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాలు సమన్వయ చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం క్రాంతి, మండల నోడల్ అధికారి నామాని సాంబయ్య, జడ్పీఎస్ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయులు సురేందర్, ప్రధానోపాధ్యాయులు జడ్పీఎస్ఎస్ బాలికలు, మధు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# గణపక సుధాకర్ కు దళిత రత్న అవార్డు



**వరంగల్ వాయిస్, ములుగు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గోవిందరావుపేట మండలం చల్వాయి వాస్తవ్యులు గణపక సుధాకర్ కు హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం చేతుల మీదుగా సుధాకర్ కు అవార్డును అందజేశారు. ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి ఈ అవార్డు అందజేస్తారు. అవార్డు రావడం పట్ల ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంకు, సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మంత్రి సీతక్కకు, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, పత్తి కుమార్, అంబేద్కర్ జయంతి కమిటీ సభ్యులకు సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.

# అందాల పోటీలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు

**తాటిపాముల వెంకట్రాములు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజా సంక్షేమానికి నిధులు లేవని చెప్పే ప్రభుత్వం వందల కోట్ల రూపాయల ఖర్చుతో అందాల పోటీలు నిర్వహించడం అవసరమా అని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో విమర్శించారు. హైదరాబాదు నగరంలో శనివారం నుంచి మిస్ వరల్డ్ 2025 పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వందలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం వలన రాష్ట్రంలోని మహిళలకు, సామాన్య ప్రజలకు,పేదలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. భర్తలు చనిపోయిన వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వికలాంగులు లక్షలాది మంది ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని సంవత్సరాల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతూ అధికారుల వద్ద మొరపెట్టుకున్న చెవిటివాని ముందు శంఖం ఊదినట్లే ఉందన్నారు. పెన్షన్లు మంజూరి కాక అనేక ఆర్థిక ఇబ్బందులతో వారు పడుతున్న బాధలు చెప్పనలవి కానివన్నారు. అలాంటి వారికి పెన్షన్లు మంజూరు చేయాలంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు, అప్పులేపుట్టడం లేదని చెబుతున్న ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి అందాల పోటీలు నిర్వహించడం ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. గొప్పల కోసం అనవసరంగా డబ్బులు ఖర్చు చేస్తే రాష్ట్రం మరింతఅప్పులపాలవుతుందన్న విషయాన్ని గమనించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అనవసర ఖర్చులను తగ్గించుకొని ఎన్నికల ముందు సామాన్య ప్రజలకు, మహిళలకు, రైతు, కూలీలకు, చేతి వృత్తుల వారికి, పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు దృష్టి సారించాలని వెంకట్రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలి

**అడిషనల్ కలెక్టర్ డీఆర్డీఓ శ్రీను**



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎక్కువ మంది కూలీలకి పని కల్పించేలా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని గూడెప్పాడు గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే ఉపాధి హామీ పనులను శ్రీను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా ఎక్కువ మంది కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేలా చూడాలని, అదేవిధంగా ప్రతిరోజు 300 నుంచి 307 కూలీ వచ్చే విధంగా కొలతలు ఇచ్చి కొలతల ప్రకారం పనులు జరిగేలా చూడాలని, అలాగే కూలీలు కూడా రూ.300లకు తగ్గకుండా కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఉదయం 6 గంటల లోపు పని ప్రదేశంలో ఉండి కొలతల ప్రకారం ఎండ తీవ్రత ఎక్కువ కాకముందే పనులు ముగించుకొని వెళ్లాలని ఏమైనా కొలతలు ప్రకారం తక్కువ పని జరిగినట్టయితే సాయంత్రం వేళల్లో వచ్చి మిగతా పని పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డి.రాజిరెడ్డి, ఈసీ జి.రాము, పీఎస్ క్రాంతి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త శ్రీనివాస్ మృతి బాధాకరం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి:** మండలం పరిధిలోని వడ్లకొండ గ్రామానికి చెందిన పర్వతగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట శ్రీనివాస్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందగా వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, గ్రామస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కుడా మాజీ చైర్మన్‌కు మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా హనుమకొండలోని తన నివాసానికి వెళ్లి, కుడా మాజీ చైర్మన్, అతని కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. వారి వెంట హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, మాజీ కమిషన్ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, బండ శ్రీనివాస్, నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, బండి రజనీ కుమార్, చింతల యాదగిరి, పులి రజినీకాంత్, జోరిక రమేష్, కంజర్ల మనోజ్, బుద్ధ వెంకన్న, పొలపెల్లి రాంమూర్తి, సత్యనారాయణ, సంపత్ రెడ్డి, రమేష్, వీరస్వామి, టీజీపీ నాయకులు డాక్టర్ మోటె చిరంజీవి, రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, కిషన్, ప్రేమ్ సాగర్ రావు, శ్యామ్ పాల్గొన్నారు.

# నాంచారమ్మ జాతరకు రావాలని ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపురంలో జరిగే ఎరుకల నాంచారమ్మ కళ్యాణ మహోత్సవ జాతరకు ముఖ్య అతిథిగా హాజరయ్యేలా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నేతలు ఆహ్వానించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ శుక్రవారం హైదరాబాద్‌లో కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీస్తుశకం 800 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఈ దేవాలయం క్రమేపుగా అనాదరణకు గురై కళా సంపద నశించిపోతోంది. ఈ సంపదను కాపాడేందుకు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం 2017 నుంచి ప్రతీ ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున జాతరను ఘనంగా నిర్వహిస్తోంది. డప్పులు, కోలాటాలు, శివసత్తులతో ఊరేగింపులు నిర్వహించి, అమ్మవారికి బోనాలు సమర్పించి, ముక్కులు చెల్లిస్తూ తమ జాతి ఆత్మగౌరవాన్ని నిలుపుకుంటున్నారు. ఈ సంవత్సరం కూడా మే 12, 2025 న ఎరుకల నాంచారమ్మ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జాతర ముఖ్య అతిథిగా కవితను ఆహ్వానిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెమసారం నాగులు, శ్రీరామ్ ఆనంద్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఓని సదానందం, హనుమకొండ జిల్లా కార్యదర్శి మానుపాటి రమేష్, ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ భాస్కర్, కోశాధికారి పాలకుర్తి సురేష్, సాల బాబు, మేడ బంగారయ్య, పాలకుర్తి ప్రమీల, కూరాకుల సరోజన తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ర్యాలీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** స్థానిక వేయి స్తంభాల గుడి నుంచి హనుమకొండ చౌరస్తా వరకు మాజీ కార్పొరేటర్ బోడ అనయ్ డిన్న ఆధ్వర్యంలో "ఆపరేషన్ సింధూర్"కు మద్దతుగా ఘన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోడ డిన్న మాట్లాడుతూ పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు భారత్‌లో చొరబడి దాడి చేసి సుమారు 27 మంది పౌరులను హత్య చేసిన ఘటన పట్ల దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురయ్యిందన్నారు. ఉగ్రవాదుల దాడులు భారతదేశ ఆడబిడ్డల గౌరవాన్ని కించపరిచే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. అయితే, భారత త్రివిధ దళాలకు చెందిన మహిళా యోధులు సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్ వంటి వీరాంగనులు, కేవలం 25 నిమిషాలలోనే సుమారు 100 మంది ఉగ్రవాదులను అంతమొందించి, పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పారు. ఇది భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిన ఘన విజయంగా పేర్కొన్నారు. భారత ప్రజలంతా సైనిక దళాలకు పూర్ణ మద్దతుగా ఉండాలని, దేశ రక్షణ బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని బోడ డిన్న పిలుపునిచ్చారు.

# డీఈవోను కలిసిన వడుప్సా వరంగల్ జిల్లా ప్రతినిధులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వడుప్సా (ట్రస్మా) వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆడెపు శ్యాం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డీఈఓ మామిడి జ్ఞానేశ్వర్ కు వరంగల్ జిల్లా ప్రతినిధులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై చర్చించిన అనంతరం ప్రైవేట్ పాఠశాలలు పబ్లిక్ అథారిటీ కిందికి రావని, హైకోర్టు ఇచ్చిన ప్రొసీడింగ్ ఆధారంగా ప్రైవేట్ స్కూల్స్ ఆర్టీఐకి ఎలాంటి సమాచారాన్ని అందజేయాల్సిన అవసరం లేదని జిల్లా కమిటీ తరఫున వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇదివరకు హైకోర్టు ద్వారా ఇతర డీఈవోల ద్వారా వచ్చిన ప్రొసీడింగ్స్ ను పరిశీలించి డీఈవో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వడుప్సా (ట్రస్మా) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా రవి, జిల్లా కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా ముఖ్య సలహాదారులు కోడం శ్రీధర్, పొన్నోజు చక్రపాణి, జిల్లా అకాడమిక్ కన్వీనర్ మడిపల్లి రాజు, ఉపాధ్యక్షుడు నాగపురి కిరణ్ కుమార్, వడుప్స (ట్రస్మా) వరంగల్ మండల అధ్యక్షుడు కూచన క్రాంతి కుమార్, వడుప్సా (ట్రస్మా) ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు ముక్కెర రవీందర్, కోశాధికారి కూరపాటి మోహన్, తదితర కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచి వినతి



**వరంగల్ వాయిస్, పరకాల :** పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు శుక్రవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో వినతి పత్రం అందజేశారు. ఫైనాన్స్ డైరెక్టర్ ఐఏఎస్ దివ్యను, ప్రాణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. సెక్రటేరియట్ లో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని కూడా కలవడం జరిగింది. 20 నెలల నుంచి డబ్బులు రాక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మా కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, దయచేసి మా బిల్లులు వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు కోరారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



## ■ సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామస్వామి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎంజీఎం సెంటర్ లో ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మె గోడ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కల రామస్వామి, అధ్యక్షుడు సాగర్, ఆటో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మహబూబ్ పాషా పాల్గొని మాట్లాడుతూ రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని, తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని, మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు రూ.4500 పెన్షన్ సౌకర్యాన్ని, ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సార్వత్రిక సమ్మెలో ఆటో కార్మికులం భాగస్వాములమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ హంజత్, సుమంత్, శ్రీనివాస్, ఎస్ డీ యాకుబ్ పాషా, కనుక స్వామి దేవేందర్, జానీ, ఎండీ హమీద్, ఎస్కే. దస్తగీర్, ఇమ్రాన్, వెంకట్ నారాయణ యాదవ్, వహీద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతలకు దాన బస్తాల వితరణ



**వరంగల్ వాయస్ గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు గోశాల గోమాతలకు రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన మాడుగుల భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి దంపతులు శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి దంపతులు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# బరిస్తా జ్యూస్ హౌస్ పై టాస్క్ ఫోర్స్ దాడి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా, ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెత్తుతున్న వ్యాపారులపై కఠినంగా వ్యవహరించాలనే లక్ష్యంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ నాయకత్వంలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ జి.బాబులాల్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో హనుమకొండలోని బాలసముద్రం ప్రాంతంలో ఉన్న బరిస్తా అనే జ్యూస్ తయారీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేయగా, ఆ సంస్థ యజమాని క్రిష్ణావు రాజేందర్ వాడుతున్న పండ్లు పూర్తిగా కుళ్లిపోయినవిగా, కొన్ని ఆహార పదార్థాలు గడువు తేదీ దాటి ఉన్నవిగా గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను ఉల్లంఘిస్తూ తయారు చేసిన దాదాపు 19 రకాల ఫ్రూట్ జ్యూస్ ఉత్పత్తులు, అంచనా విలువ రూ.21,420/–, స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ తో పాటు ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా పాల్గొన్నారు. శాంపిల్లను స్వాధీనం చేసుకుని, షాప్ యజమాని క్రిష్ణావు రాజేందర్ ను తదుపరి చర్యల నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు.

# సమన్వయంతో పని చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాల రక్షా భవన్ లోని అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జువేనైల్ బోర్డు న్యాయమూర్తి ఎండీ ఫరీహా అహ్మద్ అన్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న హనుమకొండ జిల్లా బాల రక్షా భవన్ లోని జువేనైల్ బోర్డు వడ్డేపల్లి ఎంపీపీఓ భవన్ లోకి మార్చడంతో శుక్రవారం న్యాయమూర్తి హాజరై జువేనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించారు. అక్కడి బాలల కోసం పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులతో కలిసి మాట్లాడుతూ జేజే యాక్ట్ ప్రకారం బాల రక్షా భవన్ లోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి బాలల హక్కులను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు డా.కె. గోపిక రాణి, మేరుగు సుభాష్, జిల్లా ప్రొబేషన్ అధికారులు ఏ.రమణ మూర్తి, రాధా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కాగా శానిటేషన్ నిర్వహణ



## ● అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**వరంగల్ వాయిస్, జనగామ :** పట్టణాన్ని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ అంశాల మీద సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందన్నారు. శానిటేషన్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండద్దని, పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి అయిన వెరిఫికేషన్ వివరాలను త్వరగా ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ లేని షాప్ లు ఒక్కటీ కూడ ఉండకూడదని, ఎల్ ఆర్ఎస్ ఫీజు కట్టిన వారికి ప్రొసీడింగ్ లు జారీ చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో గల 154 మంది పారిశుద్ధ కార్మికులకు రెండు జతల యూనిఫామ్ లను, టవల్ లను అదనపు కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్వోలు, ఆర్ఐ, శానిటేషన్ ఇన్ స్పెక్టర్ పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా, ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిధులు కేటాయింపజేశారు. పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. రెండు నెలల వ్యవధిలో తొర్రూరు పట్టణానికి రూ.10 కోట్లకు సమానం గల నిధులను సాధించి చూపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఎన్నికల తరువాత తక్కువ వ్యవధిలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 2025 మార్చి 20న ఎమ్మెల్యే తొర్రూరు పట్టణంలోని పలు వార్డుల్లో గల్లీగల్లీ పర్యటించారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి రోడ్లు, డ్రైనేజీలపై సమీక్ష నిర్వహించారు. పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా గమనించారు. వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ హామీకి అనుగుణంగా, ఎమ్మెల్యే పలుమార్లు రాష్ట ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లో కలుసుకుని, తొర్రూరు అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. వారి నిరంతర ప్రయత్నాలతో రూ.9 కోట్లు 46 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడారు. ఏ పనినైనా ఇలాగే సాధిస్తా, తొర్రూరు పట్టణ అభివృద్ధి నా ప్రాధాన్యత, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా లక్ష్యం, తక్కువ కాలంలోనే ఈ నిధులు రావడం సంతోషకరం, పనులన్నీ త్వరితగతిన ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే తక్షణ స్పందన, కృషిని అభినందించారు. అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

# జల్ హీ అమృత్ లక్ష్యాలను అమలు చేయండి

**◆ నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ వాయిస్, బల్దియా :** కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆస్కితో కలిసి నగరంలో చేపట్టనున్న అంశాలపై బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో స్మార్ట్ సిటీ, ఇంజినీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే గురువారం హైదరాబాద్ లో సమావేశంలో హాజరైన తదుపరి చేసిన సూచనల మేరకు జల్ హీ అమృత్ కార్యక్రమంలో భాగంగా స్టార్ రేటింగ్ ర్యాంకింగ్ ప్రకారం అమృత్ నగరాలకు కేటాయించిన ర్యాంకింగ్ లో భాగంగా జీడబ్ల్యూఎంసీకు ప్రభుత్వం రూ. 3 కోట్ల కేటాయించి, అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో నగరంలోని 5 ,15 ఏంఎల్ డీ ఎస్టీపీలలో ఆన్ లైన్ కంటినీయస్ మానిటరింగ్ సిస్టమ్ (ఓసీఈఎంఎస్) ఏర్పాటుకు, ఎస్ టీపీ భవనాల మీద సోలార్ ఎనర్జీని తయారు చేయడం కోసం ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 70 కిలో వాట్స్ ఉత్పత్తి చేసే యూనిట్ కు, 15 ఎంఎల్ డీ ప్లాంటులో మురికి నీటిని శుద్ధీకరించి పరిశ్రమలకు పంపడానికి వీలుగా (రీయూజ్) ఏర్పాటు చేయుటకు మొత్తంగా రూ.3 కోట్లకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్, స్మార్ట్ సిటీ పీఎంసీ ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

**◆ నాలాల పూడికతీత వేగంగా పూర్తి చేయాలి..**

నాలాల పూడికతీతలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధిలోని బొందివాగు, మ్యూజికల్ గార్డెన్స్ వద్ద భద్రకాళి నాలాలో కొనసాగుతున్న పూడికతీత ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ గ్రేటర్ వరంగల్ నగరం ముంపు నివారణలో భాగంగా నగరంలోని భద్రకాళి, బొందివాగు, నయింనగర్, దర్గా కాజిపేట, శాకరాశికుంట, చిన్నవడ్డేపల్లి, శివనగర్, వరంగల్ 12 మోరీల నుంచి అలంకార్ బ్రిడ్జి వరకు నాలాల పూడికతీత, నంది హిల్స్ నుంచి జూ పార్క్ వరకు గల నాలా, తిరుమల జంక్షన్ నుంచి ప్రెసిడెంట్ స్కూల్ వరకు, అమరావతి బ్రిడ్జి నుంచి ప్రెసిడెంట్ స్కూల్ వరకు కచ్చనాల పూడికతీత, ప్రెసిడెంట్ స్కూల్ నుంచి నయీం నగర్ బ్రిడ్జి వరకు, ఎస్టీ హాస్టల్ నుండి పోస్టల్ కాలనీ మస్జిద్ వరకు, వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ నుంచి చైతన్యపురి ప్రధాన రోడ్డు వరకు, దర్గా రైల్వే గేట్ నుంచి సేంట్ గ్యాబ్రియల్ స్కూల్ వరకు గల నాలాలు, కచ్చనాల బాక్స్ డ్రైయిన్స్, నాలాలతో పాటు అంతర్గత నాలాల పూడికతీత సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న దృష్ట్యా వర్షాకాలం ప్రారంభానికి ముందే ఆయా పనులు పూర్తి స్థాయిలో జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ఈ శ్రీనివాస్, ఏఈలు ముజమ్మిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో పాటు గాలి వాన బీభత్సానికి డోర్నకల్ మండలం గొల్లచర్ల పరిధి గ్రామంలోని హున్యా తండా, గోదా తండా, రాము తండా, బలపాల గ్రామాలను బహుజనవాది, సామాజిక కార్యకర్త డాక్టర్ వివేక్ సందర్శించారు. తండా, గ్రామాల ప్రజలతో మాట్లాడి బాధలను తెలుసుకున్నారు. దాదాపు 10 కుటుంబాలకు ఆస్తి నష్టం జరగగా లక్ష రూపాయలు వరకు చెక్కులను అందించారు. ప్రధాన బాధితుడు డీఎస్ఎఫ్ఐ నాయకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రతి తండాను సందర్శించారు. అకాల వర్షం వలన దాదాపు 10 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్ల పై కప్పు ఊడిపోయి ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఎలాంటి సహాయక చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. పేరుకే అధికారులు సర్వేలు చేసి ఇప్పటి వరకు వారికి సహాయం అందించకపోవడం పట్ల అధికారులు నిర్లక్ష్యం కనబడుతుందన్నారు. తక్షణమే ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణ సహాయంగా ప్రతి కుటుంబానికి రూ.10 వేల చొప్పున లక్ష రూపాయల చెక్కులను అందించినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆపద కలిగిన నేనున్నాంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డీవై గిరి, డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్, సూర్య ప్రకాష్, విష్ణు, శివ వర్మ, నరేష్, తరుణ్, వినయ్, పవన్, సునీల్, గ్రామస్థులు, అభిమానులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తులకు అన్నదానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కాశిబుగ్గలో ప్రసిద్ధిగాంచిన రంగనాయక స్వామి దేవాలయంలో శుక్రవారం హనుమాన్ భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత వెల్దండి ఓంకార్ విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయ మాజీ అధ్యక్షుడు వంగరి రవి, చిలుపూరు సురేష్, సుల్తానా సమ్మక్క, మంచాల సృజన, కూరపాటి రోజా, కుడికాల కోటేశ్వర్, గడ్డం భాస్కర్, దయానంద్, రవికుమార్, మల్లేశం, వేణు, తదితర హనుమాన్ భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ దొంగ అరెస్ట్



**వరంగల్ వాయిస్, పరకాల:** పట్టణంలో వేసవి కారణంగా రాత్రిళ్లు డోర్లు తీసి పడుకుంటున్న ఇంట్లోకి చొరబడి సెల్ ఫోన్లు దొంగిలిస్తున్న ఒక నిందితుడిని పరకాల పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. మహమ్మద్ సోహెల్ (వయసు 18), యాకూబ్ పాషా కుమారుడు, శంభునిపేట కాలనీ, వరంగల్ నివాసితుడిగా గుర్తించారు. ఈ నెల 6న రాత్రి 12 గంటల తర్వాత పరకాలలోని ఫైర్ స్టేషన్ సమీపంలోని ఓ మెస్‌లోకి షట్టర్ ఎత్తి, మెస్ డోర్‌ను తీసి లోపలికి ప్రవేశించి డ్రెస్సింగ్ టేబుల్ పై ఉన్న మూడు సెల్ ఫోన్లను అపహరించాడు. ఆ ఫోన్లను దాచిపెట్టి, మే 7న అమ్మడానికి పరకాల బస్టాండ్ వైపు వస్తుండగా, అప్రమత్తంగా ఉన్న పోలీసులు అతన్ని పట్టుకుని అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అతడిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు పంపించారు. పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, రాత్రిళ్లు ఇంటి డోర్లు మూసివేయాలని సూచించారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి శుక్రవారం మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ పుల్యాల ఓదెమ్మ మృతి చెందడం బాధాకరమని, ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, పాతకాల అరుణ్, రాచపల్లి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** అంతర్జాతీయ సరిహద్దులో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సరిహద్దు రాష్ట్రాలలో ప్రస్తుతం నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ వాసులకు సకాలంలో సహాయం, సమాచారం, సేవలను అందించే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. నిరంతరాయంగా సేవలను నిర్ధారించడానికి ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుంది. వివరాలకు ల్యాండ్‌లైన్ 011–23380556, వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ అండ్ లైజన్ హెడ్ –9871999044,హైదర్ అలీ నఖ్వీ, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు –9971387500, జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ –9643723157, సీహెచ్.చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ –9949351270 నెంబర్లలో సంప్రదించవచ్చని ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ్ ఉప్పల్ తెలిపారు.

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, మే 09, 2025

# ప్రభుత్వ పథకాల క్షేత్ర స్థాయి పరిశీలనలో వేగం పెంచండి

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ వాయిస్, బల్దియా :** ప్రభుత్వ పథకాల క్షేత్ర స్థాయి పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిప్యూటీ కమిషనర్లతో రేషన్ కార్డ్ విచారణల, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల పురోగతిపై సమీక్ష నిర్వహించి సమర్ధవంతం నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను కలెక్టర్ల లాగిన్ లోకి పంపించాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల సర్వే మొదలు పెట్టాలని రాజీవ్ యువ వికాసంకు వచ్చిన దరఖాస్తులను స్క్రీనింగ్ చేసి సిబిల్ స్కోర్ కోసం బ్యాంకులకు పంపించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బేతస్థ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ర్యాలీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** స్థానిక లక్ష్మీపురం వెంకట్రామ జంక్షన్ వద్ద ఉన్న బేతస్థ బాప్టిస్ట్ చర్చిలో వరంగల్ సంఘం స్టాండింగ్ కమిటీ ఆధ్వర్యంలో సండే స్కూల్ పిల్లల కోసం వీబీఎస్ (Vacation Bible School) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, పిల్లలచే నిర్వహించిన ర్యాలీని చర్చ్ కాపరి రెవ్. డాక్టర్. పి. కరుణ్ శ్రవణ్ ప్రార్థనతో ప్రారంభించారు. ర్యాలీకి సండే స్కూల్ సూపరింటెండెంట్ కొమ్ము టినీ, సండే స్కూల్ డైరెక్టర్ కొమ్ము సోని అపర్ణ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొమ్ము రాజు, కార్యదర్శి పోలేపాక ప్రసాద్, కోశాధికారి పోలిపాక సీతయ్య, టీచర్లు కొమ్ము సురేష్, కొమ్ము నిస్స తదితర పెద్దలు, టీచర్లు, వాలంటీర్లు, సంఘస్తులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నయా ఫాసిజాన్ని అరికడదాం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జర్మనీలో హిట్లర్ సేనలను ఎర్రసైన్యం ఓడించి, ఫాసిజానికి చెక్ పెట్టి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, ఈ ఘట్టం మనందరికీ స్ఫూర్తిదాయకమని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అన్నారు. ఉర్సుగుట్టలోని సీపీఎం జిల్లా కార్యాలయం రామా సురేందర్ భవనంలో ఫాసిజానికి వ్యతిరేకంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హిట్లర్ ప్రపంచాన్ని కబళించాలన్న తపనతో ఫాసిస్టు విధానాలను అనుసరించి లక్షలాది మందిని పొట్టన పెట్టుకున్నప్పుడు, ఎర్రసైన్యం ధైర్యంగా ఎదిరించి అతని అరాచకాలకు ముగింపు పలికిందని గుర్తుచేశారు. బెర్లిన్ పార్లమెంటు భవనంపై ఎర్రజెండా ఎగరేసిన ఘటన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కార్మికుల హక్కులను, భావ ప్రకటన స్వేచ్ఛను, మహిళల హక్కులను కాపాడే పోరాటాల్లో పాల్గొనాలని, దేశ సంపద ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని కోరారు. అభివృద్ధి మనిషి కేంద్రంగా సాగాలని, మతం, కులం, జాతి వంటి విభజనల ఆధారంగా కాకుండా అభివృద్ధి దిశగా సమాజం నడవాలని సూచించారు. భవిష్యత్‌లో నయా ఫాసిజాన్ని ఎదిరించే ఉద్యమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు వల్ల దాసు దుర్గయ్య అధ్యక్షత వహించగా, సభ్యులు యారా ప్రశాంత్, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన పాత్రికేయులు



## • కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టు సంఘాల నిరసన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆర్.ధనంజయ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా దాడులు జరిపి, శోధనలు నిర్వహించిన చర్యలను పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. పత్రికా స్వేచ్ఛను కాలరాసే విధంగా ఏపీ పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఏపీ ప్రభుత్వ తీరుపై ఆయా సంఘాల నాయకులు మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సాక్షి పాత్రికేయులు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ),టీయూడబ్ల్యూజే (143), గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని ఏపీ పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను హరించేలా ఏపీ పోలీసులు వ్యవహరించారని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించిన వారు, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని హితవు పలికారు. ఈ నిరసన కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇంచార్జి గడ్డం రాజిరెడ్డి, ఎడిషన్ బాధ్యులు లింగయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర నాయకులు వల్లాల వెంకటరమణ, పి.వేణుమాధవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, టీయూడబ్ల్యూజే (143) అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్, నాయకులు వాంకె శ్రీనివాస్, పిన్నా శివకుమార్, అల్లం రాజేష్ వర్మ, సదానందం, సాయిరాం, తిరుపతి, గొట్టె వెంకట్, సంపేట వెంకటేశ్వర్లు, వరప్రసాద్, డెస్క్ జర్నలిస్టులు మహేష్, ఓంకార్, సీనియర్ జర్నలిస్టులు అల్వాల సదాశివుడు, కోలా కృష్ణకుమార్ రెడ్డి, అహమ్మద్, బత్తిని రాజేందర్, అబ్బు వెంకట్ రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన వివిధ మండలాల రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో హాజరై, తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# కాళేశ్వరంలో భక్తులకు విస్తృత ఏర్పాట్లు

## ■ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాంతంలో భక్తుల రాకపోకల నేపథ్యంలో నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం, ఆరోగ్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన స్టేజ్, మైక్ వంటి ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, సిబ్బందికి ఆహార సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయబడింది. వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి, మూడు షిఫ్టులలో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితులకోసం 30 పడకలతో వైద్య కేంద్రాన్ని మహాదేవపూర్‌లో సిద్ధం చేయాలని తెలిపారు. అంబులెన్స్, 108 అత్యవసర సేవలు సక్రమంగా అందుబాటులో ఉండాలన్నారు. అలాగే, ఓఆర్ఎస్ పాకెట్లు, అత్యవసర ఔషధాలు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. తరువాత, కలెక్టర్ గోదావరిలో నీటిమట్టం, టెంట్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. వర్షం పడిన సందర్భంలో భక్తులకు ఇబ్బంది కాకుండా టెంట్ సిటీ వద్ద గ్రావెల్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ శాఖ అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. మధుసూదన్, డిపిఓ వీరభద్రయ్య, R&B, పీఆర్ ఇంజినీరింగ్, దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వాలి

## ■ ఎమ్మెల్యే మురళీనాయక్ కు వినతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటిస్థలాలు కేటాయించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌ను స్థానిక క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సీనియర్ జర్నలిస్టు ప్రసాద్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న 58 మంది జర్నలిస్టులకు ఇంటిస్థలాలు కేటాయించారని, వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సుమారుగా 80 మంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు మహబూబాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నారని, వారందరికీ ఇంటిస్థలాలు కేటాయించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం పాత్రికేయులకు న్యాయం చేయాలని, వారి హక్కులను గుర్తించి సహకరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో జర్నలిస్టులు దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఆయా గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీలకు సూచనలు ఇవ్వడం ద్వారా అర్హులైన జర్నలిస్టులను మొదటి జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టీయూడబ్ల్యూజే విజ్ఞప్తిపై ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ సానుకూలంగా స్పందించారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని జర్నలిస్టుల ఇంటిస్థలాల అంశాన్ని ప్రత్యేక దృష్టితో పరిశీలించి, జిల్లా అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన పేర్కొన్నారు.



# అసలు విషయం అదే..

## మావారికి నేను హీరోయిన్ అని తెలీదు: నటి అమలాపాల్

కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చిపోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రఫోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రిగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్యపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది అమలాపాల్.

# అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

## శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు



తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ– శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు– కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.



# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ– పుష్ప 2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే –టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్స్ట్ ఫిల్మ్‌లో కమిటైనట్లు– తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు– టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు– టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.





# సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

## థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ – మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు–కున్నాయి. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

# 14న పర్యాటకులకు అనుమతి లేదు

- మిస్ వరల్డ్ పోటీలకు ప్రతి ఒక్కరు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**వరంగల్ వాయిస్, ములుగు :** మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే మహిళలు ఈ నెల 14న వెంకటాపూర్ మండలంలోని పాలంపేటలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఆరోజు పర్యాటకులకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రకటించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 14వ తేదీ సాయంకాలం నాలుగు గంటల సమయంలో 30 నుంచి 35 మంది సుందరీమణులు రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్నారన్నారు. వారు మూడు గంటల పాటు రామప్పలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదన్నారు. మధ్యాహ్నం 2 తర్వాత పాలంపేట గ్రామంలోని ఆర్చి లోపలికి ఎవరికీ అనుమతి ఉండదని, పర్యాటకులను నిలిపివేస్తామని వివరించారు. దాదాపు 5 కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలను ఎగురవేయడాన్ని నిషేధించామన్నారు. రామప్ప దేవాలయం లోపల పాత్రికేయులు ఎలాంటి ఫోటోలు, వీడియోలు తీయడానికి అవకాశం లేదని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లోనే పాత్రికేయులకు అనుమతి ఉంటుందని, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఏమాత్రం అవకాశం ఉండదని స్పష్టం చేశారు. రామప్పను సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీ మహిళలకు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, సుందరీమనుల పర్యటన దృశ్య అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ రామప్ప పరిసర ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పలు దేశాలకు చెందిన సుందరీమణులు పర్యటిస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండి.రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## 24/7 అత్యుత్తమ సేవలు

- కీర్తి హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా నయీమ్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తి ఉమెన్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ను శుక్రవారం మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 50 పడకలతో 24/7 అత్యుత్తమ సేవలు అందుబాటులోకి రావడం గర్వకారణం అన్నారు. ఆసుపత్రిలో నవజాతి శిశు పిల్లల అత్యవసర చికిత్స, మహిళల ఆరోగ్య సంరక్షణ తదితర సేవలు అందించనున్నారన్నారు. ఈ హాస్పిటల్ లో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. అనుభవం కలిగిన డాక్టర్ల పర్యవేక్షనలో నిర్వహించనున్న ఈ ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ముక్క దిలీప్ కుమార్, డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన
- కలెక్టరేట్ అధికారులతో సమీక్ష



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధి గుండా వెళ్తున్న 163జి గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జాతీయ రహదారి 163జి, పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సీజీఎం ఆర్వో శివశంకర్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యా రాణిలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో మంచిర్యాల నుంచి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల మీదుగా ఖమ్మం నుంచి విజయవాడ వరకూ (నాగపూర్ -విజయవాడ) నిర్మించే 163జి గ్రీన్ ఫీల్డ్ ఎకానమిక్ కారిడార్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపులు, తదితర అంశాలపై జాతీయ రహదారుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన మాట్లాడుతూ రెండో దశ ప్రాజెక్ట్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణ కింద భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సరస్వతి పుష్కరాల తరువాత భూసేకరణ పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. భూసేకరణ పెండింగ్ లో ఉన్న ప్రాంతాల రైతులతో ఆర్బిట్రేషన్ నిర్వహించి పరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలన్నారు. భూసేకరణలో భాగంగా రైతులతో అధికారులు మాట్లాడి పరిహారం చెల్లించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల శాఖ వరంగల్, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్లు దుర్గాప్రసాద్, దివ్య, ఆర్ అండ్ బీ ఎస్ ఈ నాగేంద్ర రావు, ఈఈ సురేష్ బాబు, ఆర్డీవోలు ఎన్. రవి, ఉమారాణి, సత్యపాల్ రెడ్డి, రాథోడ్ రమేష్, నారాయణ, తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భూ భారతి చట్టంపై అవగాహన..

భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు అందజేసి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టుగా వర్ధన్నపేట మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామంలో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుని ఎంపికకు క్షేత్ర స్థాయిలో స్థితిగతులను పరిశీలించి నిబంధనల మేరకు అత్యంత నిరుపేదను పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ విజయ్ సాగర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తం దానం చేయండి

- ప్రాణదాతలుగా నిలవండి
- సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ వాయిస్, క్రైం :** ప్రతి ఒక్కరు రక్తం దాణం చేసి ప్రాణదాతలుగా నిలువాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కన్నె రాజు అలియాస్ స్విమ్మర్ రాజు, కేయూసి కానిస్టేబుల్ రవీందర్ సీపీ అభినందించారు. వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమంలో కానిస్టేబుల్ కన్నెరాజు 37వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, కానిస్టేబుల్ రవీందర్ 18 సార్లు రక్త దానం చేశారు. ఇరువురికి సర్టిఫికెట్లను అందజేశారు. రాజు, రవీందర్ లను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ముఖ్యంగా ఏప్రిల్, మే మాసాల్లో రక్తం కొరత ఏర్పడుతుందన్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, అంతర్జాతీయ తలసీమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సుబేదారి లోని హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్ లో రెడ్ క్రాస్ పాలకవర్గం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు. ముందుగా రెడ్ క్రాస్ సొసైటీలోని తలసీమియా సెంటర్ ను సందర్శించి పిల్లలతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. తలసీమియా బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలకు పాలకవర్గాన్ని అభినందించారు. అనంతరం రెడ్ క్రాస్ రక్త కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ మాగంటి శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ కె.సుధాకర్ రెడ్డి, డాక్టర్ సీహెచ్ సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణా రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు, తలసీమియా బాధితులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com